

నిశాచరుడు
అడపా చిరంజీవి

# నిశాచరుడు

రచన

**అడపా చిరంజీవి**

9989043117

రచయిత చిరునామా:

**అడపా చిరంజీవి**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,
ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,
హైద్రాబాద్-73.

ప్రథమ ముద్రణ: అక్టోబర్, 1989
e-book (kinige.com): జనవరి, 2015

© సర్వహక్కులు రచయితవి

కవర్ డిజైన్: **యం. స్వామినాథ్**, 9246565264

బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

వెల: 70/-



**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**
302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,
ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,
హైద్రాబాద్-73.

# అడపా చిరంజీవి రచనలు

1. గాలిబంగ్లా
   (జ్యోతిచిత్ర వారపత్రిక సినిమా నవలల పోటీలో ఉత్తమ ద్వితీయ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన రచన)
2. ట్రంప్ కార్డ్
3. మృత్యుసింహాసనం
   (ఆంధ్రభూమి వారపత్రిక నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి రూ. 2,500/- గెలుపొందిన అడ్వెంచరస్ థ్రిల్లర్ నవల)
4. హవేలి
   (ప్రియదత్త వారపత్రిక సీరియల్)
5. మృతసంజీవిని
   (ఉదయం దినపత్రిక సీరియల్)
6. యమడేంజర్
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
7. ఆఖరి క్షణం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
8. మరణ ముహూర్తం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
9. ప్రేమపోరాటం
   (ఆంధ్రభూమి దినపత్రిక సీరియల్)
10. నిశాచరుడు
11. రాబందుల రాజ్యం

12. సహస్రాక్షుడు
13. మరణ సరిహద్దు
14. దోషి
15. క్షణమొక యుగం
16. చీకటి కళ్లు
17. యమధర్మం
18. కింజోరి
19. యమపాశం
20. ది జంగిల్
21. ప్రవరాఖ్యుడు
22. మేరానామ్ జోకర్
    (హాస్యకథా మణిహారం)
23. వనరాణితో రేరాజు
    (శృంగార కథామంజరి)
24. ఈకథకు ముగింపు లేదు
    (కరుణ రస కథామాలిక)
25. దెయ్యాలతో దెబ్బలాట
    (భయానక రస కథాజగత్తు)
26. కపాలదుర్గం
    (చిన్నారిలోకం మాసపత్రిక సీరియల్)
27. వజ్రాల దీవి
28. కోటలో పాగా
29. రవ్వల మేడ

# నిశాచరుడు

అలారం టైంపీస్‌ని తల దగ్గర టీపాయ్ మీదుంచి మంచం మీద వాలాడు సుమంత్. అటు ఇటు ఎంత దొర్లినా అతనికి ఒక పట్టాన నిద్రపట్టడం లేదు.

ఆలోచనలు సుమంత్‌కి నిద్ర రానీయడం లేదు.

రేపటిదినం....

తనకో ముఖ్యమైన రోజు....

తన ఊహలకు రూపునివ్వబోయే ప్రథమ సోపానం....

తన మనసుకు అందమైన సుదినం....

అసలు తనకు మెలుకువ వస్తుందా, రాదా?.... కొంపతీసి అలారం కొట్టడం మానేయదు కదా....!

సమయానికి మెలుకువ వస్తే ఫరవాలేదు. లేకపోతే చాలా యిబ్బంది పడాల్సి వస్తుంది.

తన జీవితగమ్యం మారబోయే సుదినాన అలారం మోగకుండా వుంటుందా!

తను ఖచ్చితంగా రేపటి ఉదయం సరయిన టైముకే లేస్తాడు... లేచి తీరతాడు...తన గమ్యం వెంట పయనిస్తాడు.

అలా ఆలోచిస్తూనే అతడు నిద్రలోకి జారుకున్నాడు. రెండు గంటల తర్వాత.... నిజంగానే తన గమ్యం తను ఊహించని రీతిలో మూరబోతోందని సుమంత్‌కా క్షణంలో తెలియదు...!!

సడెన్‌గా మెలుకువ వచ్చిందతడికి.

కళ్లు తెరిచాడు సుమంత్.

ఆ క్షణంలోనే గణగణమని మ్రోగసాగింది అలారం టైంపీస్.

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడతడు. ఆక్షణంలోనే అలారం చేస్తున్న గణగణ శబ్దాలు సుమంత్ తీయటి కలల్ని జ్ఞప్తి లేకుండా చెల్లా చెదురు చేసేశాయి.

అతడి బద్ధకమంతా రెక్కలు కట్టుకుని ఎటో ఎగిరిపోయింది.

అదే సమయంలో సుమంత్ మనసునిండా ఒకే ఒక ఆలోచన..!

మరే ఆలోచన లేకుండా కొన్ని పనులు ముగించుకుని గబగబా కాలకృత్యాలు తీర్చుకున్నాడు.

సమయం చూసుకున్నాడు.

ఎనిమిది గంటలయింది...

లెక్క ప్రకారం ఇంకా గంట వుంది. ఈ గంటసేపు ఏం చెయ్యాలి!

సుమంత్‌కి ఏమీ తోచడం లేదు..

ఏదో తెలియని ఆతృత....

ఊహించలేని థ్రిల్లింగ్...

మనసును నిలువనీయడం లేదు.

ఏం చెయ్యాలి?... అదే ఆలోచనతో అరగంటపైనే గడిచిపోయింది.

తను వేసుకున్న సూటుమీద సెంటు స్ప్రే చేసుకుని, టై సవరించుకుని కిందకి కదిలాడు సుమంత్.

మేడమెట్లు దిగుతున్న కొడుకుని చూసి "టిఫిన్ చేసి వెళ్లు" అంది సుందరమ్మ.

"లేదు... టయిమయిపోతుందమ్మా... వెళ్ళాలి" అన్నాడు సుమంత్.

"వెళుదువుగాని... కంగారేం లేదు. ముందు టిఫిన్ చెయ్యి"

అతడు సందిగ్ధంలో వుండేసరికి అప్పుడే అక్కడికొచ్చిన సుమంత్ చెల్లెలు శైలజ అతడ్ని లాక్కెళ్లి డైనింగ్ టేబుల్ ముందు కూర్చోబెట్టింది.

"శైలూ..." ఏదో చెప్పబోయాడు సుమంత్.

మధ్యలో అడ్డుకుంది శైలజ. "ఇంకేం మాట్లాడకురా...టిఫిన్ చేసి నన్ను కాలేజీ వద్ద డ్రాప్ చేసి, నువ్వు తిరిగ్గా వెళ్ళటానికి బోల్డు టైముంది"

"హేయ్ఁ..."

"టిఫిన్ తిను, టైమైపోతోంది... సెకనుల ముల్లు నిముషాల ముల్లు పోటీపడి తిరుగుతున్నాయి"

నవ్వేసి గబగబా టిఫిన్ చేశాడు సుమంత్. తిన్నాననన్నట్లుగా, కాఫీ గడగడా తాగేశాడు. పొలమారేసరికి అతని నెత్తిమీద కొట్టింది శైలజ.

మరో నిముషంలో తల్లి ఆశీర్వాదం తీసుకుని బయటికి పరుగు తీశాడు సుమంత్.

శైలజ తన పక్కన కూర్చుని డోర్ క్లోజ్ చెయ్యగానే మారుతీ కారుని ముందుకు దూకించాడు.

మెయిన్ గేటు దాటి మలుపు తిరిగింది మారుతి. దానికంటే వేగంగా అతడి ఆలోచనలు పరిభ్రమిస్తున్నాయి.

తన గమ్యం...

తన జీవితానికో అర్థం, పరమార్థం...

మంజీర..!

తమ కలలు, ఊహలు నెరవేరబోయే సుదినం...ఈ దినం.

తమ ప్రేమ ఫలించబోయే సుదినం...ఈ దినం.

జీవితంలో మర్చిపోలేని దినం...ఈ దినం.

సుమంత్ 'లా' చదువుతున్న రోజుల్లో మంజీరతో ఒకానొక పార్టీ సందర్భంలో పరిచయం ఏర్పడింది. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అన్నట్లుగా వాళ్ళిద్దరి చూపులు కలుసుకున్నాయి. ఏవో బాసలు చేసుకున్నాయి. ఆ క్షణం నుంచే వాళ్ళిద్దరూ ప్రేమలో జీవిస్తూ విడదీయలేని ప్రేమికులుగా మారారు.

ప్రేమ అంకురార్పణకు కేంద్రస్థానం...అందమైన ముఖారవిందం, దానికి మరింత అందాన్ని చేకూర్చే విశాలనేత్రాలు.

ఇరు ప్రేమికుల హృదయాలను ఏకం చేసే 'కళ్ళు' యిక్కడ ప్రాధాన్యత వహిస్తాయి.

రెండు సంవత్సరాలు గడిచేసరికి వాళ్ళు విడదీయలేనంత గాఢ ప్రేమికులుగా మారారు.

ప్రేమకు నాంది – కళ్ళు

ప్రేమకు పునాది – పెళ్ళి

సో... ఆ ప్రేమికులు ఆర్భాటం లేకుండా, నిరాడంబరంగా పెళ్ళి

చేసుకోబోతున్నారు.

అది...

రిజిస్టర్ మ్యారేజ్.....

ఈ దినమే ఆ సుదినం....

"ఒరేయ్... మా కాలేజ్ దాటించేస్తున్నావ్‌రా..." శైలజ అరుపు విని తుళ్ళిపడి సడెన్ బ్రేక్ వేశాడు సుమంత్.

"మనిషివి యిక్కడుంటే కదా నేను గుర్తుండటానికి. నెనెక్కడ గుర్తుకొస్తాలే! అటు పక్క వదినగారు మనసునిండా నిండుకుంటే...." అంది శైలజ పుస్తకాలు అందుకుని.

ఆమె నెత్తిన మొట్టికాయ వేశాడు సుమంత్ – నవ్వుతూ చూస్తూ.

కారు దిగి డోర్ మూస్తూ అంది శైలజ. "నేను మధ్యాహ్నంకల్లా ఇంటికి వచ్చేస్తాను. నువ్వు వదినతో సిద్ధంగా వుండు. మ్యాట్నీ సినిమాకు వెళదాం"

తలవూపి యాక్సిలేటర్ తొక్కాడు సుమంత్.

మారుతి వేగం అందుకోబోయే సమయానికి గట్టిగా అరిచింది శైలజ. "రోడ్డు మీద కాస్త చూసుకుని వెళ్ళు... కొంప ముంచుతావ్"

రోడ్డుమీద స్మూత్‌గా పరుగులు తీస్తోంది మారుతీ కారు.

తన ప్రియురాలు తనకోసం కళ్ళు కాయలు కాచేలా గుమ్మంలో సజీవ శిల్పంలా ఎదురుచూస్తూ వుంటుంది. తనను చూసేసరికి బిడియం ముంచుకొచ్చి నేలచూపులు చూస్తూ వుంటుంది. అప్పుడు తను ఠీవిగా వెళ్ళి ఆమె చుబుకం పట్టుకుని సున్నితంగా పైకెత్తుతాడు. ఆ క్షణంలో సన్నటి చిరునవ్వు బుగ్గల్ని సొట్టలు చేస్తూ ఆమె పెదవులపై మెరసి తన వొళ్ళు తీయని జలదరింపుకు లోనవుతుంది.

అందమైన ఊహల్ని నిజంలా కల్పించుకుంటూ మరికొంతసేపటికి మంజీర బిల్డింగ్ పోర్టికోలో మారుతీని సడెన్ బ్రేక్‌వేసి ఆపాడు సుమంత్.

కారు ఆగిన వేగానికి సన్నటి దుమ్ముతెర పైకి లేచింది.

కారు దిగి గొంతు సవరించుకున్నాడతడు.

ఆ వెంటనే ముందుకు కదిలి మెట్లెక్కి కాలింగ్ బెల్ నొక్కాడు. లోపల బెల్ మోగుతున్న శబ్దం వినిపిస్తుంది, కానీ ఎవరూ రాలేదు.

మరో రెండుసార్లు నొక్కాడు సుమంత్.

కొన్ని క్షణాలు నిశ్శబ్దం.

సడెన్‌గా భళ్లున తెరుచుకుంది ముఖద్వారం. ఆ వెనుక ప్రత్యక్షమైంది మంజీర.

ఆమె కళ్లు చింతనిప్పుల్లా ప్రకాశిస్తున్నాయి. పళ్లకింద నరాలు పొంగాయి. తడి ఆరని కురులతో భీకరంగా వుంది మంజీర.

సజీవ శిల్పంలా ఉండవలసిన మంజీర మొహంలో ఏదో అపశృతి..! ఏమిటది?

అతను ఆలోచించుకునేలోగానే అతనికి తెలియకుండానే సుమంత్ చెంప కరెంట్ షాక్ కొట్టినట్లు చెళ్ళున పేలింది! మంజీర అరచేతి ముద్ర అతడి దవడమీద అచ్చులా పడింది.

షాక్...!!!

సుమంత్‌కి అది వూహించని షాక్....!

ఆ క్షణంలోనే ఆకాశం ఉరుములు ఉరిమింది... మెరుపులు మెరిసాయి.

మబ్బులు జెట్ ప్లెయిన్స్‌లా వేగంగా అలుముకుంటున్నాయి.

అతడి గొంతు బొంగురుపోయింది. “మంజూ...” అని మాత్రం అనగలిగాడు.

సుమంత్ జాలి చూపులకు మరింత ఉగ్రురాలయింది మంజీర. “యూ బ్లడీ యిడియట్.. డర్టీ రాస్కెల్...ఐ సే గెటవుట్ ఫ్రం హియర్” గొంతు చించుకుని అరిచింది.

“మంజూ...” ఏదో చెప్పబోయాడు సుమంత్.

“షట్ యువర్ బ్లడీ మౌత్ అండ్ గెటవుట్ యిమ్మీడియట్లీ.....” 120 డెసిబెల్స్ శబ్దంతో అరిచింది మంజీర. ఆ వెంటనే అతని ముఖంమీద భళ్ళున డోర్ మూసేసింది. డోర్ మూస్తూ “ఐ హేట్ యూ...” తీవ్రంగా అందామె.

సుమంత్ శరీరంలో కంపన ప్రారంభమయింది. అతని నరసరాల్లో బాధ... గుండెల్ని పిండివేసే బాధ.

వెనక్కి మెల్లగా మెట్లు దిగి నాలుగడుగులు వెనక్కి వేసి శిలాప్రతిమలా బిగుసుకుపోయాడు అతడు.

ఏమిటి ఇదంతా...?!

మంజీర ఎందుకలా ప్రవర్తించింది...!?

ఆమె తనను అసహ్యించుకునేంత ఘోర పాపం తనేం చేశాడు? తను చేసిన నేరం ఏమిటి?

చెంపదెబ్బ తిన్న సుమంత్ కళ్లు పచ్చబడ్డాయి. కోపంతో కాదు... బాధతో..

సడెన్‌గా సిగ్నల్ కూడా యివ్వకుండా కుండపోతగా ప్రారంభమైంది వర్షం.

అతడి శరీరం పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. తడిసిపోయిన సూట్‌ని

కాని, తల మీంచి కారుతున్న నీటిని కాని, అతడేవీ పట్టించుకునే స్థితిలో లేదు.

మెరుపులు మెరిసాయి...ఆ వెలుగులో ఒంటరి నక్షత్రంలా సుమంత్...

అసలామె మంజీరేనా..!

తనను ప్రాణాధికంగా ప్రేమించిన ప్రియురాలేనా!

తనను తన సర్వస్వంగా భావించిన సౌందర్యదేవతేనా!

సుమంత్ కళ్ళు గిర్రున తిరిగాయి...

ఆ క్షణంలోనే ఉరుములు, మెరుపుల మధ్య అతి దగ్గరలో పిడుగు పడింది.

ఆ శబ్దానికి సుమంత్ చెవులు గళ్లు పడ్డాయి. అయినా అతడు కదల లేదు. మెదల లేదు.

అదే క్షణంలో భూమి బద్దలై రెండుగా చీలిపోయి తను అథఃపాతాళానికి పోతే ఎంత బావుండనుకున్నాడు సుమంత్.

తను ప్రాణంకంటే మిన్నగా ప్రేమించిన ప్రియురాలే తనను ఛీకొట్టింది. తను చేసిన నేరం ఏమిటి?... ఆమెను ప్రేమించడమే తను చేసిన నేరమా?

ప్రేమే నేరమౌనా?

తేరుకున్న వెంటనే కారువైపు కదిలాడు సుమంత్. మొహంమీంచి కారుతున్న నీటిని అరచేతితో తుడుచుకుని కారెక్కి స్టార్టు చేసి ముందుకు దూకించాడు.

మలుపు తిరిగి వేగం పుంజుకుంది మారుతి. దానికంటే వేగంగా అతడి ఆలోచనలు గజిబిజిగా, అర్థంపర్థం లేకుండా, మతిపోయిన విధంగా... అడ్డదిడ్డంగా తిరుగుతున్నాయి.

* * *

విద్యార్థినీ, విద్యార్థులంతా క్లాసురూముల్లోకి వెళుతున్నారు.

"క్షమించవే శైలూ... మీ ఇంటికి వద్దాం అనుకునేసరికి నాకు మరో పని తగిలింది. అందువల్ల ఆగిపోవాల్సి వచ్చింది" సంజాయిషీ ఇచ్చింది రేష్మ. అమె శైలజ ప్రాణస్నేహితురాలు. ఇద్దరివీ పక్క పక్క ఇళ్ళే అందువల్ల ప్రతిరోజు ఆ ఇద్దరు స్నేహితురాళ్ళను కారులో దిగబెడుతుంటాడు.

"సర్లే... పద టైమైంది" వెయిటింగ్ రూంలోంచి బయటకొస్తూ అంది శైలజ.

వరండాలోంచి వెళ్ళి తమ క్లాసు రూంలోకి వెళ్ళబోయారు శైలజ, రేష్మలు.

రూం ఎదురుగా స్తంభం పక్కన చేరిన ఒక బేవార్సు గ్రూప్‌లో పేకేటి అనే విద్యార్థి శైలజ, రేష్మలనుద్దేశించి ఏదో బూతు కామెంట్ చేశాడు.

మిగిలిన వాళ్ళు పకపకా నవ్వారు.

శైలజ సీరియస్‌గా వెనుదిరగబోయింది. ఆమెను రేష్మ వారించి క్లాస్ రూంలోకి తీసుకు పోయింది.

"ఫూల్...ఇటువంటి రోగ్స్‌ని విడిచి పెట్టకూడదమే.... ఆ గ్రూప్ మనల్నేకాక, మన స్నేహితురాళ్లని, కాలేజీలో మిగిలిన అమ్మాయిల్ని ఎంతమందిని టీజ్ చేస్తున్నారో తెలుసా?...ఇంతవరకు ఓపిక పట్టాను. సహనానికి కూడా ఒక హద్దు వుంటుంది. చూస్తాను" కోపంగా అంది శైలజ.

"వద్దు..ఆ వెధవల జోలి మనకెందుకు?" భయంగా అంది రేష్మ.

"పిచ్చిదానా...నా సంగతి నీకింకా అర్థం కాలేదు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ. చెప్పుతో కొట్టనవసరం లేదే. వారంలోగా నువ్వే చూస్తావుగా..." ఆమెకు

మాత్రం వినిపించేంత మెల్లగా చెప్పింది శైలజ.

అది పేరుకి సైన్స్ కాలేజీ అయినా చాలామంది విద్యార్థులు ఆర్ట్స్ కాలేజీని మించిపోయే విధంగా తయారయ్యారు. నవనాగరికతతో కన్ను మిన్ను కానక మధంతో పేట్రేగిపోతున్న కాముకులు వాళ్లు... సంస్కార నిలయంలో గుడ్డిగా మసలే సంస్కారహీనులు వాళ్లు....

లెక్చరర్ లెసన్ ప్రారంభించేసరికి తన ఆలోచనల్ని ఆపేసింది శైలజ. ఆమె బి.ఎస్.సి. సెకండ్ ఇయర్ చదువుతోంది.

"ఓ సగటు విద్యార్థి మేలుకో..చదువు పేరుతో తప్పు తోవలో నడిచి నీ జీవితాన్ని చేజేతులారా నువ్వే పాడు చేసుకుంటున్నావు. గుడ్డితనం విడిచిపెట్టి ఇప్పటికయినా కళ్ళు తెరు" రేష్మ మనసు ఆక్రోశించింది....మంచి హృదయంతో.

* * *

ఓ కిళ్ళీకొట్టు దగ్గర రెండు గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ ప్యాకెట్స్ తీసుకుని చిల్లర కూడా పుచ్చుకోకుండా మారుతిని ముందుకు దూకించాడు సుమంత్.

ఇంటికి వెళ్దామా వద్దా అని కొంతసేపు కొట్టుమిట్టాడాడు. చివరికి ఇంటికి వెళ్ళడానికే నిశ్చయించుకుని గేర్ మార్చి టర్న్ చేశాడు.

మరో పది నిమిషాలకి కారు పోర్టికోలో వుంచి లోపలికి వెళ్ళాడు.

"అదేమిటి ఇంత త్వరగా వచ్చేశావు మంజీర ఏది?" ప్రశ్నించింది సుందరమ్మ ఆశ్చర్యంగా.

"ఆమె రాలేదమ్మా!" మేడ ఎక్కబోతూ క్షణం ఆగాడు సుమంత్.

"మంజీర రాకపోవడమేమిట్రా? నీకేమైనా మతి పోయిందా?"

"అవును..మతిపోయింది. నిజంగా ఇప్పుడు అదే పరిస్థితిలో వున్నాను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nishacharudu**

* * *